ఫంక్షన్‌హాల్ కల సాకారమయ్యేనా..?

- 2009 నుంచి హామీ ఇస్తున్న ఎమ్మెల్యే దానం
- నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తాజా ఎన్నికల్లో..
- ఆగిన ప్రతిపాదనలు?


ఐమాక్స్ ఎదురుగా మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణ ప్రతిపాదిత స్థలం

ఖైరతాబాద్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌వాసులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు అటకెక్కినాయి. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాస్తానని ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. ఖైరతాబాద్‌కు 2009లో మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పటి నుంచీ ఇదే వాగ్దానాన్ని ఇస్తూ ఉన్నారు. కనీసం ఈసారైనా ఫంక్షన్ హాల్ నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. డిసెంబర్‌లో జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లోనూ ఫంక్షన్‌హాల్ నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా మరోసారి గెలిచినా బీఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవడంతో ఈ హాలు నిర్మాణ ప్రతిపాదనలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అయితే తమకిచ్చిన హామీని నెరవేర్చాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. వాణిజ్య అవసరాలకు వినియోగించుకునేందుకు తమకు ఈ స్థలాన్ని అప్పగించాలని కొందరు కోరుతుండగా.. ఆ స్థలంలో ఫంక్షన్‌హాలు కాకుండా మరే ఇతర పనులకు వినియోగించినా అడ్డుకుంటామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

ఐమాక్స్ ఎదురుగా ఉన్న హెచ్‌ఎండీఏ స్థలంలో..

ప్రసాద్ ఐమాక్స్ మల్టీప్లెక్స్ ఎదురుగా దాదాపు 2.5 ఎకరాల హెచ్‌ఎండీఏ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలు కోసం ప్రతిపాదనలు చేశారు. ఇందిరానగర్‌లో ఓ కార్యక్రమానికి వచ్చిన అప్పటి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. హెచ్‌ఎండీఏ ఆధీనంలో ఉన్న స్థలాన్ని జీహెచ్‌ఎంసీకి అప్పగించాలని వెంటనే ఉత్తర్వులు ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్యే కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం కొన్ని రోజులకే ఎన్నికలు రావడం, ఎన్నికల సమయంలో పలు సమావేశాల్లో అంబేడ్కర్ పేరిట మల్టీపర్పస్ ఫంక్షన్‌హాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కానీ నేటికీ ఆహామీ అలాగే ఉంది. ఫంక్షన్‌హాల్ నిర్మాణం ప్రతిపాదనలు ముందుకు కదలడం లేదు. నేటికీ హెచ్‌ఎండీఏ స్థలం జీహెచ్‌ఎంసీకి అప్పగించే పనులు సైతం పూర్తి కాలేదని స్థానికులు వాపోతున్నారు.

ఫంక్షన్‌హాళ్ల ఖర్చు భరించలేం.. ఇళ్ల ముందు చేసుకోలేం..

నగర నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్‌లో అటు సంపన్న వర్గాలతో పాటు మురికివాడలు ఎక్కువగా ఉన్నాయి. ఇందిరానగర్‌కాలనీ, బీజేఆర్‌నగర్, మహాభారత్ నగర్, గాంధీనగర్, బుడగ జంగం బస్తీ, పార్థీవాడ, ఎంఎస్‌మక్తా తదితర బస్తీల్లోని ప్రజలు దాదాపు పేద, మధ్యతరగతి వారే. ఇక్కడ పేదలు వివాహాది శుభకార్యాలు జరుపుకునేందుకు అనువైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకైన చిన్నచిన్న ఇళ్లలో ఫంక్షన్లు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక ప్రైవేటు ఫంక్షన్‌హాళ్లలో లక్షలాది రూపాయలను ఖర్చు చేయలేక ఆర్థికంగా సతమతమవుతున్నారు. ప్రభుత్వం తరఫున ఫంక్షన్‌హాల్ నిర్మిస్తే పేదలు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు చేసుకునే వీలుంటుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయమై చొరవ తీసుకుని త్వరగా మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మించి పేదలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.


ఉత్పత్తులను తిలకిస్తున్న సందర్శకులు

ఆకట్టుకుంటున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో

బంజారాహిల్స్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): శుభకార్యాల సీజన్‌లో అందరూ కొత్తదనం కనిపించే వస్త్రాలను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపిస్తుంటారు. మోడ్రన్ కన్నా సంప్రదాయంగా కనిపించే డిజైన్‌ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఈ క్రమంలో శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన ఇండియన్ సిల్క్ గ్యాలరీలో వస్త్ర ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 3 వరకు కొనసాగుతుందని చెప్పారు.

నియోజకవర్గాల్లో జోడో పాదయాత్రలు


జోడో యాత్రలో భాగంగా పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నేత వేణుగోపాలస్వామి

బంజారాహిల్స్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించడం ఖాయమని కాంగ్రెస్ నేత, సీప వేణుగోపాలస్వామి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు మద్దతుగా సోమవారం జూబ్లీహిల్స్ లోని రోడ్ నెంబర్-1 నుంచి బంజారాహిల్స్ మీదుగా, సోమాజిగూడ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధమైన తీర్పు ఇచ్చారో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని తెలంగాణలోని మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు.


త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనలను గానం చేస్తున్న సంగీత విద్వాంసులు

ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు

పంజాగుట్ట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): విజ్ఞాన సమితి వేదవేదాంత సంగీత సాహిత్య ప్రచారసభ ఆధ్వర్యంలో వెంకటరమణ మహిళా మండలి, ఆనంద్ నగర్ మహిళామండలి, ఆనంద్‌నగర్ సంక్షేమ సంఘం, పద్మావతి నగర్ మహిళా మండలి సౌజన్యంతో త్యాగరాజ ఆరాధనోత్సవాలు, విజ్ఞాన సమితి సంగీతోత్సవాలు సోమవారం ఆనంద్‌నగర్ కమ్యూనిటీ హాలులో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం కలశస్థాపన, ఉపనిషత్ పారాయణం, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, త్యాగరాజ అష్టోత్తరాలతో సాప్తాహిక దీక్షతో వేడుకలు మొదలయ్యాయి. జంటనగరాలలోని ప్రముఖ సంగీత విద్వాంసులచే త్యాగరాజస్వామి పంచ రత్న కీర్తనల సమిష్టి గానం ఆకట్టుకుంది. విద్వాన్ పి.పూర్ణచందర్‌కు సంగీత విజ్ఞాన విశారద బిరుదును ప్రదానం చేశారు. అనంతరం స్వల్ప వ్యవధి కచేరీలు ఆహూతులను మైమరిపించాయి. ఫిబ్రవరి 4 వరకు ఆరాధనోత్సవాలు, సంగీతోత్సవాలు జరుగుతాయని సమితి అధ్యక్ష, కార్యదర్శులు సూరి వెంకటేశ్వర్లు, వీవీ సుజ్ఞాన్, సంగీత ప్రియులు, సంగీత విద్వాంసులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

లెనిన్ శత జయంతి వేడుక


లెనిన్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

బోరబండ, జనవరి 29(ఆంధ్రజ్యోతి):కమ్యూనిస్టు పార్టీ మహోపాధ్యాయులు లెనిన్ నాయకత్వంలో ప్రపంచ కార్మికులకు ఎనిమిది గంటల పని హక్కు అమలైయిందని సీపీఎం జూబ్లీహిల్స్ కన్వీనర్ రాపర్తి అశోక్ అన్నారు. సోమవారం రెండు బొమ్మల సెంటర్‌లో లెనిన్ శత జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.సాయిశేషగిరిరావు, స్వామి, బిక్షపతి, భాగ్యరాజు పాల్గొన్నారు.

బల్కంపేటలో కొనసాగుతున్న ఉత్సవాలు

అమీర్‌పేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్ల మ్మ పోచమ్మ ఆలయంలో 3వ రోజు సోమవారం శతచండీయాగ సహిత మహాకుంభాభిషేకం మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రుత్వీకులు, వేదపండితులు పుణ్యాహవచ నం, చతుర్వేద పారాయణం, యజ్ఞశాల, తృతీయకాల పూజ, ఉదయం 9 గం టలకు ద్రవ్యహోమం, మూలమంత్ర జపం, మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, స్వస్తి దీపారాధన మంత్రపుష్పం మొదలగునవి నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు పుణ్యాహవచనం, చతుర్వేద పారాయం, యజ్ఞశాల తృతీయకాల పూజ, రాత్రి 7.30కు నీరాజనమంత్ర పుష్పంతో పూజలు, ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తుండడంతో ఆలయ ప్రాంగాణం కిటకిటలాడింది. కార్యక్రమంలో ఈవో కుంట నాగరాజు, చైర్మన్ సాయిబాబాగౌడ్, సూపరింటెండెంట్ రమేష్ తదితరుల పాల్గొన్నారు.

'విద్యుత్ లైన్లకు దూరంగా నిర్మాణాలు చేపట్టాలి'

హైదరాబాద్ సిటీ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో విద్యుత్ లైన్లకు తగిలేలా భ వనాలు నిర్మిస్తుండంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. 33 కేవీ విద్యుత్ లైన్లకు 1.5 మీటర్ల దూరంగా నిర్మాణాలు చేపట్టాలని, లేదంటే షార్ట్‌సర్క్యూట్ జరిగే అవకాశాలుంటాయని విద్యుత్‌శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. సికింద్రాబాద్ పరిధిలో బేగంపేట, ప్రకాష్‌నగర్‌తో పలు ప్రాంతా ల్లో భవన నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్‌తీగలకు తగిలేలా నిర్మాణాలు చేపట్టడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు నెలకొంటున్నాయని సికింద్రాబాద్ లైన్స్ అధికారులు చెబుతున్నారు. విద్యుత్‌లైన్ల కింద నిర్మాణాలు చేపడితే భవిష్యత్‌లో సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటునట్లు అధికారులు చెబుతున్నారు.

విధులకు వెళ్లి వచ్చే లోపు ఇంట్లో చోరీ

యూసుఫ్‌గూడ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): విధులకు వెళ్లి వచ్చేలోపు ఇంట్లో అల్మారాలోని బంగారం, నగదు చోరీకి గురైంది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసకుంది. రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్న రమేష్‌గౌడ్, సుజాత దంపతులుపిల్లలతో కలిసి నివాసం ఉంటున్నారు. సుజాత ఓ ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీ కాగా, రమేష్‌గౌడ్ ఫ్లెక్సీ వర్క్స్ చేస్తుంటాడు. ఇటీవల తమ కుమార్తె శారీ ఫంక్షన్ చేశారు. ఈ సందర్భంగా తెచ్చిన 12 రింగులు, లాంగ్ చైన్, నెక్లెస్ ఇతర బంగారు వస్తువులు, 2 వేలు నగదు అల్మారాలో దాచారు. రోజూ ఇంటి తాళాలు పిల్లల కోసమని బూట్లతో దాచి విధులకు వెళ్తుంటారు. ఐతే ఈ నెల 28వ తేదీ సాయంత్రం ఇంటికి వచ్చిన తరువాత అల్మారా చూడగా బంగారు వస్తువులు, నగదు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎర్రగడ్డ సారధినగర్‌లో అగ్నిప్రమాదం

ఎర్రగడ్డ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని సారధినగర్ వైష్ణవి రెసిడెన్సీ రెండో ఫ్లోర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం మధ్యాహ్నం అపార్ట్‌మెంట్‌లోని రెండో అంతస్తులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు హుటాహుటిన వచ్చి గంటలసేపు కష్టపడి మంటలను అదుపు చేశారు. కానీ అప్పటికే ఇంట్లో ఫర్నిచర్, సామగ్రి కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఫైర్ సిబ్బంది సమయానికి చేరుకోవడంతో మంటలు ఇతర ఫ్లాట్స్‌లోకి వ్యాపించకుండా చర్యలు తీసుకున్నారు. సుమారు రూ.10 లక్షల వరకు నష్టం జరిగి ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు.

ఓయూలో లైట్స్ అండ్ సౌండ్ లేజర్ షో

ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

తార్నాక, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ భవనానికి రూ.11.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన లైట్స్ అండ్ సౌండ్ లేజర్ షో కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. లేజర్ వెలుగుల ప్రొజెక్షన్ ద్వారా వర్సిటీ చరిత్రను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఓయూ పాత్రను, భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని సజీవంగా వివరించేవిధంగా రూపొందించారు. కాగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 16 మిలియన్లకు పైగా రంగుల కలయికతో డీఎంఎక్స్ ప్రొటోకాల్‌ని ఉపయోగించి 600 కంటే ఎక్కువ లైట్లను పొందుపరిచారు. ఈ సందర్భంగామంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువైన ఓయూ ఆర్ట్స్ కాలేజీ బిల్డింగ్‌కు అధునాతనమైన టెక్నాలజీతో లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీకి ఏర్పాటు చేసిన లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ ప్రారంభోత్సవం సాంస్కృతిక గొప్పతనాన్ని, కళాత్మకతకు ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. దేశానికి ఎంతోమంది మేధావులు, ప్రముఖులను సమాజానికి అందించిన గొప్ప చరిత్ర ఉస్మానియా యూనివర్సిటీకి ఉందని, ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న ఓయూ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓయూ వీసీ డా.రవీందర్ మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో సాంస్కృతిక మౌలిక సదుపాయాలను కల్పించడానికి సహకరించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ట్స్ కాలేజీకి ఏర్పాటు చేసిన లేజర్ వెలుగులు ఓయూకు కొత్త కళను తీసుకొచ్చాయని అభిప్రాయపడ్డారు. మాజీ వీసీ ప్రొఫెసర్ డీసీ రెడ్డి, తిరుపతి రావు, సినీనటుడు సాయికుమార్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పారిపోయిన దొంగ కోసం ఐదు బృందాలు


అమీర్‌అలీ

పంజాగుట్ట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పోలీసుల కళ్లుగప్పి పారిపోయిన పాతబస్తీకి చెందిన ఘరానా నేరస్థుడు మహమ్మద్ అమీర్‌అలీని పట్టుకోవడానికి ఉన్నతాధికారులు ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఐదుగురు ఎస్‌ఐలు, సిబ్బందితో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. జూమ్ కార్ యాప్‌లో కారు బుక్ చేసుకుని తప్పించుకుని తిరుగుతున్న అమీర్‌అలీని బాధితుడు ఈనెల 26 రాత్రి స్వయంగా పట్టుకుని పంజాగుట్ట పోలీసులకు అప్పగించాడు. ఈ క్రమంలో అతడికి గాయాలు కావడంతో పోలీసులు అదే రోజు రాత్రి చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా వారి కళ్లుగప్పి పారిపోయిన విషయం తెలిసిందే.. పోలీసుల విచారణలో అతను ఘరానా నేరస్తుడని తెలిసింది. యాప్‌ల ద్వారా కార్లు అద్దెకు తీసుకుని వాటి నెంబర్ ప్లేట్లు మార్చి దొంగ నెంబర్ ప్లేట్లు పెట్టుకుని వాటిలో తిరుగుతూ కత్తి చూపించి దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్నాడని తెలిసింది. అతడిపై రామచంద్రాపురం, ఎస్‌ఆర్‌నగర్, ఎల్బీనగర్, కొత్తూరు, షాద్‌నగర్, రాజేంద్రనగర్, తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో 12కు పైగా కేసులున్నట్లు సమాచారం. ఈనెల 26న జూమ్‌యాప్‌లో కారు బుక్ చేసుకుని నెంబర్ ప్లేట్ మార్చి తిరుగుతుండగా అమీర్‌పేటలో వాహనం యజమాని మోహన్‌రెడ్డి అతడిని గుర్తించి వాహనం వెంటపడ్డాడు. పంజాగుట్ట అగర్వాల్ ఆసుపత్రి సమీపంలో కారును ఆపాడు. ప్రధాన రహదారిపై వాహనాలను ఢీ కొడుతూ రావడంతో వాహనదారులు, స్థానికులు గమనించి అమీర్‌అలీపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట పోలీసులు అక్కడికి చేరుకుని అమీర్‌అలీని అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డ అతడిని చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా పారిపోయాడు. అతడు చేసిన నేరాలు ఒక్కొక్కటీ బయటపడుతుండడంతో పోలీసులు కంగుతిన్నారు. ఘరానా నేరస్థుడు తమ కస్టడీ నుంచి పారిపోవడంతో అతడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.


రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న చినజీయర్‌స్వామి

మానవ సేవే సర్వ ప్రాణి సేవ: చినజీయర్

బేగంపేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): 'మానవ సేవే సర్వ ప్రాణి సేవ' అని త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. బేగంపేటలో అనంత రిహాబ్ ట్రాన్సిషనల్ కేర్, పెయిన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను చిన జీయర్ స్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణంగా మానవ సేవే మాధవసేవ అంటారు. కానీ ఈ గ్రహం మీద నివసిస్తున్న ఇతర ప్రాణుల గురించి ఎవరూ ఆలోచించరన్నారు. భగవంతుడు మనందరినీ సమానంగానే సృష్టించాడు. మనం గాలి, నీరు, మొక్కలు, జంతువులు, పురుగులు, ఇతర ప్రాణాల గురించి కూడా ఆలోచించాలన్నారు. వైద్యప్రముఖులు, దాతలు కలిసి ఈ మిషన్‌ను సాకారం చేసినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. మనుషులు ఆరోగ్యం బాగులేక పోతే వైద్యుల వద్దకు వెళ్తారన్నారు. కానీ జంతువులు అనారోగ్యం అనిపించినప్పుడు వాటికవే నయం చేసుకుంటాయన్నారు. ఒక కుక్కగానీ, పిల్లిగానీ ఆరోగ్యం బాగలేక పోతే ఏమీ తినకుండా ఉపవాసం చేస్తాయని తెలిపారు. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న వైద్యులు, దాతలకు ఈ సందర్భంగా చినజీయర్ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. అనంత రీహాబిలిటేషన్ సహ వ్యవస్థాపకుడు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రీహాబ్ థెరపీ అనేది మన తర్వాతి స్థాయికి సమాధానం లాంటిదన్నారు. మేం రోగులను నేరుగా చేర్చుకోమని, కేవలం ఆస్పత్రి నుంచి రిఫర్ చేస్తేనే తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ భాస్కర్ రావు, కిమ్స్- సన్‌షైన్ ఎండీ డాక్టర్ గురవారెడ్డి, ఎంపీ టీజీ వెంకటేష్, ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి, మైహోం గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాస శిక్షణ సమర్థతను పెంచుతుంది


శిక్షణ సందర్భంగా మాట్లాడుతున్న టీఎస్ఎస్పీ అడిషనల్ డిజీపీ స్వాతిలక్రా

యూసుఫ్‌గూడ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): పోలీసులు విధుల్లో సమర్థవంతంగా వ్యవహరించేందుకు, ఆర్థిక, సామాజిక, కుటుంబ సమస్యల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు మిత్ర వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరమగా ఉంటుందని టీఎస్ఎస్పీ అదనపు డీజీపీ స్వాతిలక్రా అన్నారు. యూసుఫ్‌గూడ టీఎస్ఎస్పీ ప్రథమ పటాలంలో సోమవారం అమృత విశ్వ విద్యాపీఠం ఆధ్వర్యంలో మిత్ర (షేర్ అండ్ షైన్) రెండో బ్యాచ్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. 30 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. అడిషనల్ కమాండెంట్ నరేందర్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్స్ సత్యనారాయణ, జవహర్‌లాల్, ఆర్ఐలు ధర్మారావు, సాంబయ్య, శంకర్, రవీందర్, రాజేశం, ఆర్ఎస్ఐలు, ఫస్ట్‌బెటాలియన్ సిబ్బంది, అమృత విద్యాపీఠం నిపుణులు డాక్టర్ భవానీ, ఫ్యాకల్టీ రాధి కాశెట్టి, రాధికామోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలు రద్దు చేయాలని నేడు నిరాహారదీక్ష


మాట్లాడుతున్న కె.శ్యామ్‌ప్రసాద్

పంజాగుట్ట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తుండగా మనదేశంలో మాత్రం ఈవీఎంల ద్వారా నిర్వహిస్తున్నారని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ డైరెక్టరేట్ ఆఫ్ పబ్లికేషన్స్ (డీపీడీ) విభాగం రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ కె.శ్యామ్‌ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈవీఎంల పనితీరులో కూడా అనుమానాలు ఉన్నాయన్నారు. పొరుగున ఉన్న బంగ్లాదేశ్, అభివృద్ధి చెందిన దేశాల్లో బ్యాలెట్ విధానం ద్వారానే ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న ఇందిరా పార్క్ వద్ద నిరాహారదీక్ష చేపడుతున్నామని వెల్లడించారు. న్యాయవాదులు సురేంద్రనాథ్, జి.అనంద్ కుమార్, ఇంజనీరింగ్ జేఏసీ నాయకుడు జి.కార్తీక్ పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో సీపీ శ్రీనివాస్, జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ తదితరులు

మహిళా భద్రత, ఫోక్సో యాక్ట్‌పై అవగాహన

హైదరాబాద్ సిటీ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న బాలికల రక్షణ, ఫోక్సో యాక్ట్‌పై అవగాహన పెంచేందుకు భరోసా సెంటర్ నిర్వహించిన మూడు రోజుల అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్ సీపీ కె.శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సదస్సులో రోజుకు 100 మంది టీచర్లు చొప్పున 300 మందికి శిక్షణ అందించనున్నట్లు సీపీ తెలిపారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించడం, వేధింపులు గుర్తించడం, దాని గురించి ఫిర్యాదు చేయడం వంటి అంశాలను విద్యార్థులకు ఎలా అవగాహన పరచాలనే అంశంపై టీచర్లకు శిక్షణ ఇస్తారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫిర్యాదు చేయడం, భరోసా కేంద్రాన్ని ఎలా సంప్రదించాలనే పుస్తకాలను ఈ సందర్భంగా సీపీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ క్రైం ఏవీ రంగనాథ్, హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ పరతినిధి సీమా శిఖారితో పాటు పలువురు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

ఈఎస్‌ఐ గ్రేవ్‌యార్డులో పనులు ప్రారంభించాలి


ఈఎస్‌ఐ గ్రేవ్‌యార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): ఈఎస్‌ఐ ఆసుపత్రి వెనుక ఉన్న గ్రేవ్ యార్డులో అభివృద్ధి పనులను వెంటనే ప్రాంభించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులు ఆదేశించారు. సోమవారం సనత్‌నగర్ డివిజన్‌లోని ఈఎస్‌ఐ గ్రేవ్‌యార్డ్, కైలాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రాంతం సీటైప్‌కాలనీ పార్క్‌లో వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారితో కలిసి పర్యటించారు. ముందుగా ఈఎస్‌ఐ గ్రేవ్‌యార్డ్‌ను సందర్శించారు. అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరైనా పనులు ప్రారంభించకపోవడాకి గల కారణాలను అధికారులను ప్రశ్నించారు. పనులకు సంబంధించిన డిజైన్ ఫైనల్ చేయని కారణంగానే పనులు ప్రారంభించలేదని అధికారులు వివరించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ.. 14 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈఎస్‌ఐ గ్రేవ్‌యార్డ్‌లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మొదటి విడతలో రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు.


● కైలాష్ నగర్‌లో..

సనత్‌నగర్ డివిజన్‌లోని కైలాష్‌నగర్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తలసాని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల కోసం రూ.3.30 కోట్లు మంజూరయినట్టు ట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఎంసీ జగన్, డీఈ మోహన్, వాటర్ వర్క్ జీఎం హరిశంకర్, నాయకులు కొలను బాల్‌రెడ్డి, సంతోష్‌కుమార్, శేఖర్, సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, బాలరాజ్, గులాబ్‌సింగ్ పాల్గొన్నారు.

గ్రేటర్‌లో బీఆర్ఎస్ పట్టును మరోసారి చాటాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి కోసం పని చేయండి
- ఖైరతాబాద్ కార్యకర్తల సమ్మేళనంలో ఎమ్మెల్యేలు

బంజారాహిల్స్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ బీఆర్ఎస్‌కు కంచుకోట అని మరోసారి నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నగర అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం కార్యకర్తల సమ్మేళనం సోమవారం బంజారాహిల్స్‌లోని లేక్‌వ్యూ బంజారాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కానీ వాటిని నేరవేర్చడం ప్రభుత్వం తరం కాదన్నారు. ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలను లైన్‌లో నిలబెట్టిన కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో విముఖత పెరిగిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటి మళ్లీ విజయం సాధించాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకుడు ఎల్.రమణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మొత్తం మీద 1.8 శాతం ఓట్లుతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. అనేక చోట్ల స్వల్ప మెజారిటీతో కాంగ్రెస్ గెలిచిందని కానీ గ్రేటర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భారీ మెజారిటీతో గెలుపొందారన్నారు. సమావేశంలో కార్పొరేటర్ మహాలక్ష్మి, వనం సంగీతా యాదవ్, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మామిడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న ఎమ్మెల్యేలు నాగేందర్, గోపీనాథ్, నాయకుడు ఎల్.రమణ

● పనుల పర్యవేక్షణ


యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీలలో విద్యుత్ నిర్వహణ సమస్యలను పర్యవేక్షిస్తున్న శాఖ బాంజారాహిల్స్ ఎస్ఈ టి.చంద్రశేఖర్, డీఈ ఎస్.నరేందర్‌రెడ్డి, ఏడీఈ పి.ప్రేమ్‌కుమార్, ఎల్లారెడ్డిగూడ ఏఈ బి.సాంబశివరావు తదితరులు. - యూసుఫ్‌గూడ



ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొఫెసర్ కోదండ రాంను దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పులి కల్పన, శంకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో సంఘం సభ్యులు నవీన్‌కుమార్ ఉన్నారు. - అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



హైదరగూడలోని సెయింట్ పాల్ హైస్కూలులో ఆదివారం జరిగిన 2వ తెలంగాణ రాష్ట్ర వెటరెన్స్ టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ డబుల్ విన్నర్‌గా గాంధీ ఆస్పత్రి గైనకాలజీ ప్రొఫెసర్ మహాలక్ష్మి, డెర్మాటాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సరిత గెలుపొందారు. సోమవారం గాంధీ మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందజేశారు. కార్యక్రమంలో గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, గాంధీ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వేణు పాల్గొన్నారు. - అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



సీతాఫల్‌మండిలో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్లమెంటరీ బూత్ స్థాయి సమావేశానికి సోమవారం తార్నాక డివిజన్ నుంచి టీపీసీసీ సెక్రటరీ జీడీ అమర్నాథ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మజీ, శైలేందర్, కిషోర్, శేఖర్, రవి, జాకీర్, సుధా పాల్గొన్నారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి



ప్రభును సన్మానిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు, సీఐ సైదులు, ఎస్ఐలు సతీష్, బసు

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సన్మానం

రెజిమెంటల్‌బజార్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): సమయ స్ఫూర్తితో ఆటో నుంచి పడిపోయిన బ్యాగును బాధితురాలికి అందించిన గోపాలపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రభును టీటీఐ బేగంపేట ఏసీపీ శంకర్‌రాజు, గోపాలపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు సన్మానించారు. శనివారం చందానగర్‌కు చెందిన అన్నపూర్ణ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగి ఆటోలో చందానగర్‌కు వెళ్తుండగా సికింద్రాబాద్ ఈస్ట్ మెట్రోస్టేషన్ వద్ద ఆటో నుంచి బ్యాగు రోడ్డు మీద పడిపోగా ట్రాఫిక్ కానిస్టేబుల్ ప్రభు తీసి భద్రపరిచి లా అండ్ ఆర్డర్ పోలీసుల సమక్షంలో బాధితురాలు అన్నపూర్ణకు అందించిన విషయం విదితమే. బ్యాగులో ఉన్న రూ.5లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, పట్టు చీరెలు కాపాడిన కానిస్టేబుల్‌ను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సతీష్, బసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంపై విమర్శలు చేస్తే ఊరుకోం

అడ్డగుట్ట, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంపై లేని పోని విమర్శలు చేస్తే ఊరుకోమని అడ్డగుట్ట వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్. యాదగిరి హెచ్చరించారు. సోమవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంటనే ప్రొఫెసర్ కోదండరాం పేరు వినిపిస్తుందని, అలాంటి కోదండరాంను ఉద్యమ ద్రోహులు అనడం మంచిది కాదని హెచ్చరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనని ఎర్రబెల్లి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి లాంటి వారు పదవుల వ్యామోహంతో తెలంగాణను మోసం చేసిన వ్యక్తులే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారని అన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. కోదండరాంకు ఎమ్మెల్సీ ఎలా ఇస్తారని ప్రశ్నించడం బీఆర్ఎస్ నేతల్లో ఓర్వలేని తనమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కేటీఆర్ మాటలు ప్రజలు నమ్మరన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఓయూలో లైట్స్ అండ్ సౌండ్ లేజర్ షో

- ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



రిమోట్ సిస్టమ్ ద్వారా లైట్స్ అండ్ సౌండ్ లేజర్ షో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తదితరులు

తార్నాక, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ భవనానికి రూ.11.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన లైట్స్ అండ్ సౌండ్ లేజర్ షో కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. లేజర్ వెలుగుల ప్రొజెక్షన్ ద్వారా వర్సిటీ చరిత్రను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఓయూ పాత్రను, భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని సజీవంగా వివరించేవిధంగా రూపొందించారు. కాగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో 16 మిలియన్లకు పైగా రంగుల కలయికతో డీఎంఎక్స్ ప్రొటోకాల్‌ని ఉపయోగించి 600 కంటే ఎక్కువ లైట్లను పొందుపరిచారు. ఈ సందర్భంగామంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువైన ఓయూ ఆర్ట్స్ కాలేజీ బిల్డింగ్‌కు అధునాతనమైన టెక్నాలజీతో లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీకి ఏర్పాటు చేసిన లైట్ అండ్ సౌండ్ సిస్టమ్ ప్రారంభోత్సవం సాంస్కృతిక గొప్పతనాన్ని, కళాత్మకతకు ప్రతీకగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. దేశానికి ఎంతోమంది మేధావులు, ప్రముఖులను సమాజానికి అందించిన గొప్ప చరిత్ర ఉస్మానియా యూనివర్సిటీకి ఉందని, ఇంతటి గొప్ప చరిత్ర ఉన్న ఓయూ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓయూ వీసీ డా.రవీందర్ మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో సాంస్కృతిక మౌలిక సదుపాయాలను కల్పించడానికి సహకరించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ట్స్ కాలేజీకి ఏర్పాటు చేసిన లేజర్ వెలుగులు ఓయూకు కొత్త కళను తీసుకొచ్చాయని అభిప్రాయపడ్డారు. మాజీ వీసీ ప్రొఫెసర్ డీసీ రెడ్డి, తిరుపతి రావు, సినీనటుడు సాయికుమార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్‌డీ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

జేబీఎస్ వద్ద తాత్కాలిక మరమ్మతులేనా..

పక్కా పనులకు మోక్షం ఎప్పుడో ?

- ప్రమాదకరంగా పరిసర ప్రాంతాల రోడ్లు

మారేడ్‌పల్లి, జనవరి 29(ఆంధ్రజ్యోతి): జూబ్లీ బస్‌స్టేషన్‌లోకి వచ్చి వెళ్లే ప్రధాన మార్గాల్లో రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా మారాయి. బస్ స్టేషన్‌లోకి బస్సు వెళ్లే క్రమంలో గుంతలతో డ్రైవర్లు ఆందోళనకు గురవుతున్నారు. ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయం వారి ముఖంలో కనబడుతుంది. అదేవిధంగా జేబీఎస్ బయటకు తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఆర్టీసీ బస్సులను నడిపే క్రమంలో ఉన్న ప్రధాన మార్గం ప్రమాదకరంగా మారింది. వందలాది ఆర్టీసీ బస్సులు బస్‌స్టేషన్‌లోకి వచ్చి వెళ్లే రహదారులు అధ్వానంగా మారి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. తాత్కాలికంగా గుంతల్లో మట్టిని పోయడం తప్ప రోడ్లను అభివృద్ధి చేయడం లేదని ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే సిటీ బస్‌స్టాప్ ఉంది. జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులతో పాటు సిటీ బస్సులు ఇక్కడ నిలపడంతో ప్రయాణికులు, జేబీఎస్‌కు రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారితోపాటు ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి నెలకొంది. జేబీఎస్‌లోకి వెళ్లే ప్రధాన మార్గంతో పాటు బస్ స్టేషన్‌లో నుంచి బయటకు వెళ్లే రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్ స్టేషన్‌లోకి వెళ్లే ఎంట్రెన్స్, బయటకు వెళ్లే ఎంట్రెన్స్ రహదారులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



ప్రమాదకరంగా మారిన జేబీఎస్ అవుట్ గేట్ వద్ద రోడ్డు



ప్రమాదకరంగా మారిన జేబీఎస్‌లోకి వెళ్లే ప్రధాన రోడ్డు

వాహనాలు దెబ్బతింటున్నాయి



జూబ్లీ బస్‌స్టేషన్‌లోకి వెళ్లి వచ్చే రెండు రహదారుల్లో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతలతో వాహనాలు దెబ్బతింటున్నాయి. తాత్కాలికంగా గుంతల్లో మట్టిని నింపుతున్నారు. పక్కా మరమ్మతులు చేపట్టడం లేదు. అధికారులు స్పందించాలి.

- ఓం ప్రకాష్, ఆటో డ్రైవర్

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలి



ప్రయాణికులు, వాహనదారులు జూబ్లీ బస్‌స్టేషన్‌లోకి వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికుల భద్రత సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని పాడైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేసే దిశగా ఆర్టీసీ అధికారులు కృషి చేయాలి.

- చరణ్, ప్రయాణికుడు

ఎండోమెంట్‌తో పాటు ఇతర కమిటీలు నియమించాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్

బౌద్ధనగర్, జనవరి 29(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎండోమెంట్ కమిటీలతో పాటు బూత్‌స్థాయి, అనుబంధ సంస్థల కమిటీలకు ప్రక్రియ సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్ కుమార్‌ను ఆదేశించారు. సోమవారం నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ సికింద్రాబాద్ నియోజకవర్గ బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పలు సమస్యలు, నూతన కమిటీలు, తదితర అంశాలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకవచ్చారు. మొట్టమొదటి సారిగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో సమావేశం నిర్వహిస్తున్నామని, నియోజకవర్గంలో ఐదు డివిజన్లలో ఎండోమెంట్ కమిటీతో పాటు పార్టీ అనుబంధ సంస్థలు కమిటీల ప్రక్రియను పూర్తిచేసి నాలుగు రోజుల్లో తన వద్దకు తీసుకురావాలన్నారు. గతంలో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీచేసిన వారిని కమిటీలో చేర్చాలని ఆదేశించారు. 220బూత్ కమిటీలను పూర్తిస్థాయిలో నియమించాలన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించటానికే పార్టీ ఉందని, తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మాణికేశ్వరినగర్‌లో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటుపై చర్చిస్తామని తెలిపారు. ఉస్మానియాబస్తీలో నెలకొన్న సమస్యను పరిష్కరిస్తామన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సబ్బండ వర్గాల ప్రజలకు నివాసయోగ్యంగా కాస్మోపాలిటన్ నగరంగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్‌తో సహా అత్యధిక స్థానాలు పార్టీ గెలుసుకుంటుందని తెలిపారు. అనంతరం సికింద్రాబాద్ ఇన్‌చార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం మనమంతా కలిసికట్టుగా ఉత్సాహంతో పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆదం సృజన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ముఖ్య నాయకులు నాగులూరి కృష్ణకుమార్‌గౌడ్, దీపక్‌జాన్, అనిల్‌కుమార్, అమర్నాథ్‌గౌడ్, సందీప్‌రాజు, గంటా రాజు, షకీల్‌ఖాన్, మహ్మద్ వహిదుద్దీన్, కిషోర్, సతీష్, మహేందర్, జామప్రభ, ఇందుమతి, శిల్పాచారి, అభిషేక్, రవి, చక్రం, హరి, రవిశంకర్ పాల్గొన్నారు.



దర్యాప్తు చేస్తున్న ఏసీపీ రామలింగరాజు, సీఐలు లక్ష్మీనారాయణరెడ్డి, విస్లావత్ సర్దార్‌నాయక్

బోయినపల్లిలో భారీ చోరీ

బోయినపల్లి, జనవరి 29(ఆంధ్రజ్యోతి): ఓ ఇంటిలో సోమవారం సాయంత్రం భారీ చోరీ జరిగింది. బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దతోకట్ట దాసాంజనేయస్వామి దేవస్థానం వద్ద ఉన్న వైష్ణవి ఆర్కేడ్‌లోని ప్లాట్ నెంబర్ 202లో దొంగలు పడి సుమారు 30తులాల బంగారం కొంత నగదు ఎత్తుకెళ్లారు. బేగంపేట్ ఏసీపీ రామలింగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. న్యూబోయినపల్లిలోని దాసాంజనేయస్వామి దేవాలయం ఎదుట ఉన్న వైష్ణవి ఆర్కేడ్‌లో సురేష్‌కుమార్ అనే వ్యాపారి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో నాలుగురోజుల క్రితం ఇంటిలో ఓ శుభకార్యం జరిగింది. అయితే రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులలో ఒకరు అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఆస్పత్రికి కుటుంబ సభ్యులు వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తలుపులు తెరుచుకుని ఇంటిలో సామగ్రి చిందరవందరగా పడి ఉన్నాయి. బెడ్రూంలోకి వెళ్లి అలమరా చూసేసరికి అలమ రాకూడా తెరిచి ఉంది. దీంతో ఇంటిలో చోరీ జరిగిందని గ్రహించిన కుటుంబ స భ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న బోయినపల్లి పోలీసులు డీఐ విస్లావత్ సర్దార్‌నాయక్, బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డిల ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. 30తులాల బంగారంతో పాటు కొంత నగదు పోయినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు.

స్వర్గవాటికలో అత్యాధునిక మార్చురీ ప్రారంభం



స్వర్గవాటికలో మార్చురీని ప్రారంభిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ సిదాన

తిరుమలగిరి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి ఆర్టీసీ కాలనీలో ఉన్న పర్యావరణ అనుకూల శ్మశాన వాటికలో అత్యాధునిక మార్చురీని ఎంసీఈఎంఈ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిదానా సోమవారం ప్రారంభించారు. ఈ మార్చురీకి నాలుగు మృతదేహాలను భద్రపరిచే సామర్థ్యం కలదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, స్వర్గవాటిక ట్రస్టల సహకారంతో నడుస్తుందన్నారు. ఈ సందర్భంగా స్వర్గవాటిక వ్యవస్థాపక ట్రస్టీ అధ్యక్షుడు సురేందర్‌పాల్‌సింగ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో మూడు మాన్యువల్ చితిల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వాటిలో ఒకటి మహా ప్రస్థానం వద్ద ఉన్న దానితో సమానంగా పెద్దదిగానూ ఉంటుందన్నారు. ఇదే ప్రాంతంలో అదనంగా ఈసీజీ, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, సీబీసీ, హెచ్‌బీ ఏ1సీ, ఛాతి ఎక్స్‌రేలు వంటి ఖర్చుతో కూడుకున్న ఆరోగ్య పరీక్షలు అందించే ఎనీ టైమ్ క్లినిక్(ఏటీసీ)ని ప్రారంభించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. ఈ ఏటీసీ మార్కెట్ ధరలో 10 నుంచి 20 శాతం మాత్రమే చార్జ్ చేయనున్నామని పేర్కొన్నారు. మార్చురీ ఖర్చు సుమారు 20లక్షలు, పరికరాలు సివిల్ పనులకు ట్రస్టీ రామ్ గోయల్, జనరేటర్ బ్యాకప్ కోసం ట్రస్టీ జోధాని, సీసీటీవీ కోసం ట్రస్టీ జయంత్ జైన్ ఉదారంగా విరాళాలు అందించారని తెలిపారు. ఈ స్వర్గ వాటికలో దహన సంస్కారాల కోసం గోకాష్ఠ (గోమాయ్‌తో తయారు చేసిన లకడి గోబర్ ఆఫ్ దేశీ జాతి ఆవు, ఎద్దు) ను ఉపయోగించడంతో పర్యావరణ మైలురాయిని సాధించిందన్నారు. ఎవరూ క్లెయిమ్ చేయని మృతదేహాలకు ఉచితంగా దహన సంస్కారాలు అందిస్తున్నామని తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు 50 శాతం తగ్గింపును అందిస్తున్నామని చెప్పారు. అంత్యక్రియల కోసం పూజామందిరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ అధికారి తేజ్‌దీప్ కౌర్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏఎన్ఎంలు

ఏఎన్ఎంలకు అలవెన్స్‌లు ఇవ్వాలి

హరిహరకళాభవన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఆగ్జలరీ నర్సింగ్ మిడ్‌వైఫ్(ఏఎన్ఎం)లకు వివిధ ప్రోగ్రాంలకు ఇవ్వవలసిన ఖర్చులు, అలవెన్స్‌లు తక్షణమే ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించారు. సికింద్రాబాద్ హరిహరకళాభవన్ ఆవరణలో సోమవారం యూనియన్ నగర అధ్యక్షుడు జె.కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు విడుదల చేసిన అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని మిషన్ ఇంద్రధనస్సు, కంటి వెలుగు ఖర్చులు అలవెన్స్‌లు చెల్లించాలని, ఎన్‌సీడీ ప్రోగ్రాం అమౌంట్ రెండు సార్లు ఇవ్వాలని, ఏవీడీ ఖర్చులు ఇప్పించాలని డిమాండ్ చేసి అనంతరం డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జె.వెంకటికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు ఎ.కవిత, నగర ప్రధాన కార్యదర్శి బి.కిరణ్మయి, ఉపాధ్యక్షురాలు పి.లక్ష్మీబాయి, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మడ్ ఫోర్ట్ మోడ్రన్ ధోబీఘాట్‌కు మోక్షం

- ఇరువర్గాలతో మాట్లాడిన అధికారులు
- సమస్య పరిష్కారానికి అంగీకారం



కోర్టులో ఉన్న కేసులను విత్‌డ్రా చేసుకుంటామని అంగీకరిస్తూ సంతకాలు పెట్టి అదనపు కలెక్టర్ మధుసూదన్‌రావు, ఈడీ ఆశన్న, అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న రెండు గ్రూపుల అధ్యక్షులు, ప్రతినిధులు

మారేడుపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి) : విబేధాలకు తావివ్వకుండా ఐక్యతను బలముగా చాటితే రెట్టింపు స్థాయిలో ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేకూరుతాయని హైదరాబాద్ అదనపు కలెక్టర్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. సోమవారం సిక్ విలేజ్ మడ్‌ఫోర్ట్ ధోబీఘాట్‌లో రూ. 80 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మోడ్రన్ లాండ్రీ ధోబీఘాట్‌ను ఆయనతో పాటు బీసీ వెల్ఫేర్ ఈడీ జి.ఆశన్న సందర్శించారు. మడ్‌ఫోర్ట్‌లో 2017లో ప్రభుత్వం రూ.80 లక్షలతో మోడ్రన్ లాండ్రీ ధోబీ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ విషయంలో అప్పటికే రెండు గ్రూపుల సభ్యులు విడిపోయి రిజిస్టర్ నెంబర్ 985 సంఘం, రిజిస్టర్ నెంబర్ 262 సంఘాల మధ్య స్వల్ప విబేధాలు కాస్త కోర్టుకు వరకు వెళ్లాయి. దీంతో కొన్నేళ్లుగా పూర్తయిన మోడ్రన్ లాండ్రీ ధోబీఘాట్ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఇరు గ్రూపుల సంఘ సభ్యులను సంధి ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం సిక్ విలేజ్ పోర్టు ఫేస్ టు ధోబీఘాట్‌లో ఇరు గ్రూపుల సంఘ ప్రతినిధులతో ఉన్నత అధికారులు రజక బోర్డు సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్‌రావు. బీసీ వెల్ఫేర్ ఈడీ జి.ఆశన్న మాట్లాడుతూ విబేధాలకు తావివ్వకుండా ఐఖ్యతగా మెలుగుతూ లబ్ధిపొందాలని సూచించారు. ఇరువర్గాల మధ్య ఉన్న విబేధాలను స్పష్టంగా విని రెండు సంఘాలకు లబ్ధి చేకూరేలా సూచనలు చేశారు. అనంతరం రెండు సంఘాల మధ్య కోర్టులో ఉన్న వివాద సమస్యను సత్వరమే పరిష్కరించుకోవాలని కోరారు. ఇందుకు రెండు సంఘాల ప్రతినిధులు అంగీకరిస్తూ పత్రాలపై సంతకాలు చేసి అధికారలకు అందజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ లోపు సమస్యను పరిష్కరించుకుంటే ఆ వెంటనే మోడ్రన్ ధోబీఘాట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇరుపక్షాలు ఏమైనా ఆటంకాలు కలిగిస్తే మోడ్రన్ ధోబీఘాట్‌ను ఇక్కడి నుంచి తొలగించి మరో చోట ఏర్పాటు చేసే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రజక బోర్డు సభ్యులు ఎం.నరసింహ, జి.నరేష్‌తో పాటు రెండు గ్రూపుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లకు దూరంగా నిర్మాణాలు చేపట్టాలి



విద్యుత్ లైన్లకు తగిలేలా చేపడుతున్న పనులు

హైదరాబాద్ సిటీ, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో విద్యుత్ లైన్లకు తగిలేలా భవనాలు నిర్మిస్తుండంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. 33 కేవీ విద్యుత్ లైన్లకు 1.5 మీటర్ల దూరంగా నిర్మాణాలు చేపట్టాలని, లేదంటే షార్ట్‌సర్క్యూట్ జరిగే అవకాశాలుంటాయని విద్యుత్‌శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. సికింద్రాబాద్ పరిధిలో బేగంపేట, ప్రకాష్‌నగర్‌తో పలు ప్రాంతా ల్లో భవన నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్‌తీగలకు తగిలేలా నిర్మాణాలు చేపట్టడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు నెలకొంటున్నాయని సికింద్రాబాద్ లైన్స్ అధికారులు చెబుతున్నారు. విద్యుత్‌లైన్ల కింద నిర్మాణా లు చేపడితే భవిష్యత్‌లో సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటునట్లు అధికారులు చెబుతున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



నోవాకేర్ ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఈవో డాక్టర్ ప్రమోద్‌గుప్తా, ఏఓ ఆనంద్‌బాబు

బోయినపల్లి, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లిలోని నోవాకేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వివిధ రకాల స్కానింగ్ పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేసి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం బోయినపల్లిలోని నోవాకేర్ ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని సీఈవో డాక్టర్ ప్రమోద్‌గుప్తా, ఎండీలు సురేష్, ప్రవీణ్‌గుప్తాలు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 240 మంది వచ్చి వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో గతంలో ఎవరూ నిర్వహించని విధంగా రూ.6వేల విలువ గల ఫైబ్రాస్కాన్ లివర్ సంబంధిత స్కాన్‌లతో పాటు పలు రకాల స్కాన్‌లు పూర్తిగా ఉచితంగా రోగులకు చేశారు. అంతే కాకుండా జనరల్ మెడిసిన్, కంటి పరీక్షలు, గైనకాలజీ (గర్భాశయం), హృదయ, కాలేయం సంబంధిత వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించి రోగులకు మందులను పంపిణీ చేసి సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా సీఈవో డాక్టర్ ప్రమోద్‌గుప్తా మాట్లాడుతూ మద్యం సేవించేవారికి, ఎక్కువసేపు కూర్చునేవారికి ఒబెసిటీ, డయాలసిస్, అధిక కొవ్వు కలిగి ఉన్న వారికి ప్రత్యేకంగా వైద్య పరీక్షలు ఈ శిబిరంలో నిర్వహించినట్లు తెలిపారు. సుమారు లక్ష రూపాయల విలువ గల మందులు, పరీక్షలు ఉచితంగా చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపైన అశ్రద్ధ చూపరాదని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హాసిని, డాక్టర్ సురేందర్‌లతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 29 (ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్కాజిగిరి రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. లాలాగూడ - మల్కాజిగిరి రైల్వేస్టేషన్ మార్గమధ్యలో గుర్తుతెలియని 45 ఏళ్ల వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

విద్యార్థులు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలి

బోయినపల్లి : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలని నారాయణ విద్యాలయాల జనరల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్ డివిజన్‌లో 7 నారాయణ పాఠశాలలకు సంబంధించిన ఇండియన్ మాస్టర్స్ ఒరిటర్(వేదిక) పేరిట బోయినపల్లిలోని నారాయణ పాఠశాలలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులు గోపాల్‌రెడ్డి, ఏజీఎం పురుషోత్తంరెడ్డిలు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.